# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE

REACHING NATIONS

*India's National Spiritual Newspaper*

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXIX | MARCH 2024 | NO. 04


## THE HOLY BIBLE

**Please memorize this portion**

కీర్తనలు 31 : 17-24

17. యెహోవా, నీకు మొఱ్ఱపెట్టియున్నాను నన్ను సిగ్గునొందనియ్యకుము భక్తిహీనులు సిగ్గుపడుదురు గాక, పాతాళమునందు వారు మౌనులై యుందురు గాక.

18. అబద్ధికుల పెదవులు మూయబడును గాక. వారు గర్వమును అసహ్యమును అగపరచుచు నీతిమంతులమీద కఠోరమైన మాటలు పలుకుదురు.

19. నీయందు భయభక్తులుగలవారి నిమిత్తము నీవు దాచి యుంచిన మేలు యెంతో గొప్పది నరులయెదుట నిన్ను ఆశ్రయించువారి నిమిత్తము నీవు సిద్ధపరచిన మేలు ఎంతో గొప్పది.

20. మనుష్యుల కపటోపాయములు వారి నంటకుండ నీ సన్నిధి చాటున వారిని దాచుచున్నావు వాక్కలహము మాన్పి వారిని గుడారములో దాచుచున్నావు

21. ప్రాకారముగల పట్టణములో యెహోవా తన కృపను ఆశ్చర్యకరముగా నాకు చూపియున్నాడు ఆయన స్తుతినొందును గాక.

22. భీతిచెందినవాడనైనీకు కనబడకుండ నేను నాశనమైతిననుకొంటిని అయినను నీకు నేను మొఱ్ఱపెట్టగా నీవు నా విజ్ఞాపనల ధ్వని నాలకించితివి.

23. యెహోవా భక్తులారా, మీరందరు ఆయనను ప్రేమించుడి యెహోవా విశ్వాసులను కాపాడును గర్వముగా ప్రవర్తించువారికి ఆయన గొప్ప ప్రతికారము చేయును.

24. యెహోవాకొరకు కనిపెట్టువారలారా, మీరందరు మనస్సున ధైర్యము వహించి నిబ్బరముగా నుండుడి.

# దేవుని నిశ్చయతతో అనిశ్చిత సమయాలు!

# UNCERTAIN TIMES WITH THE CERTAINTY OF GOD!


గౌరవనీయులైన ముఖ్య సంపాదకురాలు, రెవరెండ్. ఏంజెలిన్ సెల్వకుమారి


ఆశ్చర్యక్రియలు జరిగించు దేవుడవు నీవే జనములలో నీ శక్తిని నీవు ప్రత్యక్షపరచుకొనియున్నావు కీర్తనలు 77:14



యేసుక్రీస్తు నామములో మీకు శుభములు!

ఈ ఆర్టికల్ ద్వార మరల మీతో సంబంధము కలిగియుండుట గొప్ప ఆనందము. మనము ఇప్పటికే 2024వ సంవత్సరములో రెండు నెలలు పూర్తి చేసుకున్నాము. సమయము ఎంతో వేగముగా ప్రయాణిస్తున్నట్లుగా కనిపిస్తుంది! కీర్తన 77 ప్రకటించునదేమనగా మనము విశ్వసించుచున్న దేవుడు, ఆశ్చర్య-కార్యములు చేయు దేవుడు, మరియు ఆయన తన జనములలో తన శక్తిని ప్రత్యక్షపరచుకొనుటకు సంతోషించువాడైయున్నాడు. ఆయన అసాధ్యమైనవి చేయుటకు ఎంతగానో వేచియున్నాడు మరియు ఈ ప్రయాణమంతట ఆయన యందు మన యొక్క ధృఢమైన విశ్వాసమునందు సంతోషించుచున్నాడు.

స్పీడ్ బంప్స్, బ్లైండ్ స్పాట్స్, వంపులు, ఆకస్మిక మునకల వలె మన జీవితముయొక్క ప్రయాణము అనేక వంకర మరియు మలుపులతో నిండియున్నది. దానిని ఎంతో అనిశ్చితముగా చేయుచున్నది. నిరంతర మార్పులతో నిండిన మరియు ఈ తెలియని మార్గముల ద్వార పోవుట ఒక ప్రాముఖ్యమైన సవాలును తీసుకొనివచ్చి కలతపెడుతుంది.


తరువాయి భాగము 3వ పేజిలో





ప్రతిధ్వనించు పిలుపు

**క్రిష్టియన్ యూట్యూబ్ ఛానెల్!**

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశమును !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము 2 గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

REACHING NATIONS

## *from your dearly beloved brother...*





దేవుడైన యెహోవా ఇశ్రాయేలు యొక్క దేవుడు స్తుతింపబడును
గాక ఆయన మాత్రమే ఆశ్చర్యకార్యములు చేయువాడు
కీర్తనలు 72 : 18

### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.


HON. EDITOR-IN-CHIEF
Rev. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.

MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.

GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.

ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)

EDITORIAL BOARD
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Sis. L. Mariya Anjalin, M.A., M.Sc., B.Ed.
Rev. Dr. K.R. Rajasekaran

EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858
95661 31858

E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com

YOUTUBE CHANNEL
Echo of His Call


ప్రభువునందు ప్రియులారా,

మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క సాటిలేని నామములో మీకు శుభములు.

గత కొన్ని నెలలలో ప్రభువు మా పరిచర్యలను ఆశ్చర్యకరమైన రీతిలో నడిపించాడు. మా యూట్యూబ్ ఛానెల్ మరియు



*Watch Night New Year Service*

మా ప్రతిధ్వనించుపిలుపు మాస పత్రికలద్వార వెలువడుతున్న తన ప్రేమ పూర్వక వర్తమానముల ద్వార దూరముగా ఉన్న అనేకమంది ప్రజలను ప్రభువు దర్శించాడు. డిశంబర్ 2023, 31వ తేదిన నిర్వహించిన నూతన సంవత్సరపు వాచ్‌నైట్ కార్యక్రమమును ఆశీర్వాదకరముగా ఉండునట్లు ప్రభువు ఆశీర్వదించాడు.



*Pr P. Arokiadas with Senior Pastor*

మా నెహెమ్యా బైబిల్ కళాశాలలో చదువుకున్న పాస్టర్. పి. ఆరోగ్యదాస్, ప్రస్తుతము వాలసరవాక్కమ్‌నందు ఉన్నాడు. అతడు మా ప్రధాన కార్యాలయమునకు వచ్చి తన శక్తివంతమైన సాక్ష్యమును పంచుకున్నాడు. అతడు అక్కడ నూతన పరిచర్యను ప్రారంభము చేశాడు.



*Bro. Suresh Tirge and his son Avinash Tirge with Senior Pastor*


Our Ministries: ◘ ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) ◘ BIBLECOR - Postal Courses (3 languages) ◘ YouTube Ministry ◘ Online Courses ◘ Theological Correspondence Courses (2 languages) ◘ Church Planting ◘ Nehemiah Bible Colleges ◘ Gospel Printing Press ◘ Great Commission Partners ◘ St. Paul's Matriculation School ◘ Crusades ◘ Community Development

సహోదరుడు. సురేష్ టిర్జె మరియు అతని కుమారుడు అవినాష్ టిర్జె అను వీరిద్దరు చత్తీస్‌గడ్ రాష్ట్రమునుండి మా ప్రధాన కార్యాలయమునకు వారి బంధువులతో వచ్చారు. మా ప్రతిధ్వనించుపిలుపు మాసపత్రికను హిందీ బాషలో చదువడము ద్వార ఆశీర్వదించబడినందున మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క నామమును అతడు మహిమపరచాడు.



*One day retreat held at Mahabalipuram*

ముందువరుసలో పనిచేయు ప్రభువు యొక్క సహకారులకొరకు దయచేసి ప్రార్థించుము ఏలయనగా వారు మా ప్రధాన సంఘముయొక్క పలురకములైన కార్యక్రమములను చేయుచున్నారు.

మహాబలిపురములో జనవరి 26, 2024న నిర్వహించిన ఒక్కరోజు రిట్రీట్‌ను ప్రభువు ఆశీర్వదించాడు ఇందులో మా నెహెమ్యా బైబిల్ కళాశాల విద్యార్థులు మరియు ప్రధాన సంఘ యౌవనస్థులు 60 మంది పాల్గొన్నారు.

మా రెసిడెన్షియల్ హిందీ నెహెమ్యా బైబిల్ కళాశాల విద్యార్థుల కొరకు దీర్ఘకాలిక ప్రణాళికను అభివృద్ధిచేయుటకు ప్రభువు మమ్ములను ఆశీర్వదించాడు మరియు ఉత్తరభారత దేశమునుండి వచ్చిన వలస ఉద్యోగులకు సువార్తను ప్రకటించుటకు దేవుడు ప్రియ సహోదరుడు లాయర్ ధర్మరాజ్, పాస్టర్ ఫ్రాంక్లిన్ మరియు పాస్టర్ దేవదాస్‌లతో కూడ ధీర్ఘకాలిక ప్రణాళిక కలిగియుండునట్లు ప్రభువు మాకు



సహాయము చేశాడు. వీరు ఇటీవలి కాలములోనే ఉత్తరభారత-దేశములో పరిచర్య చేయుటకు వారిని వారు సమర్పించుకున్నారు.

ప్రతిధ్వనించుపిలుపు పరిచర్య యొక్క దేవుని పరిచారకులందరికొరకు మరియు పరిచర్యలన్నిటికొరకు దయచేసి ప్రార్థించుము. దేవుని కృప మీ అందరితో ఉండునుగాక. ఆమేన్.

క్రీస్తుయేసునందు మీ సేవకులు
పాస్టర్. అలెక్స్ శ్యాంసన్ శ్యామ్
పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్
(+91) 98412 71858 / 98410 71858,
E.mail : sam@echoofhiscall.org

## దయచేసి గమనించండి: ప్రతిధ్వనించుపిలుపు చదువరులు

మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ 5 నిమిషముల వర్తమానములను తెల్లవారుజామున 2 గంటలనుండి తమిళ్, తెలుగు, ఇంగ్లీషు మరియు హిందీ బాషలలో ప్రతిదినము ప్రసారము చేయుచున్నాము. వర్తమానములను చూడటము ద్వార మీరు దేవుని కృపను పొందుకొనగలరు.

అంతేకాకుండ, నా మొబైల్ నంబర్స్‌ను మీమొబైల్ ఫోన్స్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్

1వ పేజి తరువాయి భాగము

నేను నడుపునప్పుడు, ఎల్లప్పుడు నావి-గేషన్‌మీద ఆధారపడతాను. మొదటగా, దారి తప్పి పోకుండ నా గమ్య స్థానమును చేరుటకు నిశ్చయించు-కుంటాను మరియు రెండవదిగా, మరియు అత్యంత ప్రాముఖ్యముగా ముందున్న మార్గము యొక్క స్వభావమును అర్థము చేసుకొనుటకు. నేను కొండ ప్రాంతములో నివసిస్తాను మరియు దాని అర్థమేమనగా నేను ఎన్నో ఎగుడు దిగుడులను ఎదుర్కొంటాను. గూగుల్ మ్యాప్స్‌వలె అప్లికేషన్స్ ముందున్న మార్గము యొక్క చిత్రాలను చూపించడము ద్వార ఎంతో క్షేమముగా నడుపుటకు నాకు సహాయము చేస్తాయి. ఉదాహరణకు, నేను వంకరను ఎదురుచూడగలను మరియు దాటుటను ఆపివేయుదును, దాటుటకు సరియైన మార్గముకొరకు సిద్ధపడుదును, చీకటి స్థలాలయందు నెమ్మదిగా వెళ్లుదును, తెలియని మార్గములయందు చాలా జాగ్రత్తగా నడుపుదును. జి పి యస్‌తో, అనిశ్చిత మార్గముల విషయమై నేను ఎంతగానో సిద్ధపడ్డాను. తరచుగా, జి పి యస్‌తో కూడ జీవము వచ్చి-యుండాలని నేను కోరుకొందును! అది మొదటనుండి చివరివరకు చూచుటకు సహాయకరముగా ఉండును.

మీ గురించి నాకు తెలియదు, అయితే వ్యక్తిగతముగా, దేనిని ప్రారంభము చేయకముందే ముగింపును తెలుసుకొనుటకు నేను ప్రాధాన్యతను ఇస్తాను.

**Statement about ownership and other particulars about the Newspaper Echo of His Call (Telugu) - Form IV (See Rule 8)**

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | **New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah $2^{nd}$ Street, Chepauk, Chennai - 600 005.** |
| 2. Periodicity | : | **Monthly** |
| 3. Printer, Editor, Owner & Publisher | : | **S. Sam Selva Raj** (Same Address) |
| 4. Nationality | : | **Indian** |

I, **S. Sam Selva Raj** hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

**March 2024** **S. Sam Selva Raj.**

ఎక్కడికి వెళ్లుచున్నానో తెలియకపోతే పనిచేయుటకు నాకు కష్టముగా ఉంటుంది. నేను మొదట ఫలితములను గురించి ఆలోచించుటకు ఇష్టపడుదును తరువాత వెనుకకు పనిచేయుదును. ఏది ఏమైనా జీవితము ఆ విధముగా పనిచేయదు. అది మనపట్ల ఊహించని సవాళ్లను విసరుతుంది, మనము ఆ సవాళ్లను అతి తక్కువగా నిరీక్షించు సమయములో. ప్రియులు అకస్మాత్తుగా మరణించటము, ఉద్యోగము మారుట, ఆర్థిక ఇబ్బందులు, లేక సంబంధములలో ఊహించని తుపానులు అను మొదలగునవి మనము ఊహించని విషయాలకు ఉదాహరణలు.

ఇటువంచి అనిశ్చిత విషయములతో ఏ విధముగా మనము వ్యవహరించాలి? వివాహమై 27 సంవత్సరాలైన ఒక జంటను నేను జ్ఞాపకమునకు తీసు-కొనివస్తున్నాను, వారికి ముగ్గురు అందమైన పిల్లలు ఉన్నారు మరియు ఒకరినొకరు అర్థము చేసుకొనేవారు అనే విషయములో పేరుగాంచినవారు మరియు ఒకరిపట్ల ఒకరు జాగ్రత్త కలిగియుండేవారు. అకస్మాత్తుగా, వారిద్దరు విడాకులు తీసుకొనబోవుచున్నారని నేను విన్నాను, ఆశ్చర్యమునకు గురియయ్యాను. నేను దానిని గురించి భార్యను అడిగినప్పుడు, ఆమె నాతో ఇట్లనెను- కనీసము ఊహించని సమయములో అది సంభవించినది. ఈ విధముగా సంభవిస్తుందని నేను ఎప్పుడు ఊహించలేదు.

అది చాలా కష్టతరమైనది మరియు బాధాకరమైనది, అయినప్పటికి సత్యము అదే విధముగా నిలుస్తుంది. ఈ అన్ని పరిస్థితులలో, ఒకటి నిశ్చయము. దేవుడు నమ్మదగినవాడు! భయము, నొప్పి, బాధ, ఓట-ములు, విఫలత, సంతోషము మరియు ఆనందము అను మొదలగువాటిలో దేవుడు నమ్మదగినవాడు.

కీర్తనలు 77:14నందు బైబిల్ సెలవిచ్చు-నదేమనగా, ఆశ్చర్యక్రియలు జరిగించు దేవుడవు నీవే, జనములలో నీ శక్తిని నీవు ప్రత్యక్షపరచుకొనియున్నావు-ఇది ప్రతి పరిస్థితిలో.

వ్యక్తిగతముగా మరియు సంఘముగా, ప్రభువు మన సంఘములలో మరియు కుటుంబములలో ఈ అనిశ్చిత సమయాలలో ఏమి చేయబోవుచున్నాడో మనము తెలుసుకోవాలనుకొంటాము.

వీటన్నిటికిపైన, ఒక పెద్ద ప్రశ్న యేమి-టనగా, ఈ అన్ని పరిస్థితులలో దేవుడు ఎక్కడ ఉన్నాడు? ఇది అత్యంత సాధారణమైన మరియు భయానక ప్రశ్న.

ప్రజలు చిక్కుకొనిపోయి, ఎక్కడికి వెళ్లాలో తెలియక, ఎలా వెళ్లాలో తెలియక మరియు వారి భవిష్యత్తు యొక్క తరువాయి వరుసలో ఏమి చేయాలో తెలియని స్థితిలో ఉన్నప్పుడు దేవుడు ఆశ్చర్యకార్యములు చేయునని బైబిల్ సెలవిచ్చుచున్నది. అనిశ్చిత సమయాలు! మనలో ఎంతమంది అనిశ్చిత సమయాల ద్వార వెళుచున్నారో నాకు తెలియదు. నా జీవితము ఎప్పుడు మారదా? మీరు సవాళ్ల సమయాలను అనుభవించుచున్నప్పుడు కూడ, దేవుడు నిశ్చయముగా సింహాసనముమీద ఉన్నాడు. అయన ఇంకను పరిపాలన చేయుచున్నాడు. మనము ఆయనవైపు చూచు విధముగా ఆయన మన జీవితములో కొన్ని పరిస్థితులను అనుమతిస్తాడు, మరియు ఈ పరిస్థితుల ద్వార ఆయన హెచ్చింపబడతాడు.

ఇశ్రాయేలీయుల జీవితాలకన్న మరొక ఉదాహరణ లేదు. దాసత్వమునుండి విడుదలకొరకు 400 సంవత్సరములు వారు ప్రార్థించుచుండిరి. తుదకు, ప్రభువు ఆశ్చర్యకార్యములు చేశాడు మరియు ఐగుప్తీ-యుల మధ్యలో తన బలమును ప్రకటించాడు. తెగుళ్లు, మరణము, ఎఱ్ఱసముద్రము రెండు పాయలుగా మారడము, ఏ సముద్రము ద్వారనైతే ఇశ్రాయేలీయులు దాటారో అదే సముద్రములో ఐగుప్తీయుల సైనికులు మునిగిపోయారు. 10 తెగుళ్ల ద్వార దేవుని బలము ఐగుప్తీయులకు తెలియజేయబడినది. దేవుడు ఊరకనే వారిని ఆ దేశములోనుండి బయటకు తీసుకొని వచ్చి ఉండాల్సినది. ఈ యెహోవా ఎవరో! ఆయన ఎటు-వంటి వాడో! ఐగుప్తీయులు తెలుసుకోవడము మాత్రమే కాదు ఆయన ప్రజలైన ఇశ్రాయేలీయులు కూడ తెలుసుకొనునట్లు చేశాడు. పరీక్ష సమయములో నిలిచియుండుటకు. అందువలన మనము ఈ 2024వ సంవత్సరములో కూడ దానిని గురించి మాట్లాడు-చున్నాము!

## అనిశ్చిత సమయాలతో ఏ విధముగా వ్యవహరించాలి?

అనిశ్చిత సమయాలలో, మనము అను-భవించు బాధలు ఈ విధముగా ఉంటాయి. తికమక, సందేహము, ప్రశ్నించడము, భయము, చింత, ప్రస్తుత పరిస్థితికి ఇతరులను నిందించటము, కోపము, నిరాశ, చిరాకు, క్రుంగిపోవుట, చేదు పరిస్థితి, అధైర్యపడుట, చింత, ఒంటరితనము, దు:ఖము మరియు వేదన ఇక ముగింపు లేకుండ మనము చెప్పుకుంటు పోవచ్చును! కాబట్టి, మనము మన జీవితమును ముగిద్దామా లేక మన జీవితమును మనమే అదుపులోనికి తీసుకొనివద్దామా మరియు ఏమి జరుగబోవడము లేదని నటించుట మరియు ప్రవాహముతోనే వెళ్లుటనా?

ఇటువంటి సమయాలలో మనము ఏమి చేద్దాము?

**1. దేవుని వాగ్దానమును గట్టిగా పట్టుకొనుము! మన భవిష్యత్తు ఆయన ఎరుగును!!**

తెలియని మీ భవిష్యత్తును తెలిసిన దేవుని చేతులలో ఉంచుము.

ఇతర మాటలలో చెప్పాలంటే, దేవుడిని హత్తుకొనుము. ప్రారంభము చేయకమునుపే మరియు ప్రణాళికచేయకమునుపే ప్రార్థించుట అనేది చాలా ముఖ్యమైనది, అనగా మనిషి నుండి కాకుండ దేవుని నుండి నడుపుదలను వెదకడము. ఏదైనా నూతనముగా మొదలుపెట్టడము ప్రారంభించకమునువు దేవుని వాక్యమునందు ఆ విషయమును స్థిరపరచుకొని ముందుకు వెళ్ళుట చాలా ప్రాముఖ్యము.

తరువాయి భాగము 6వ పేజిలో

नहेम्याह बाइबल कॉलेज
रेसिडेन्शल कॉलेज, चेन्नई।
माध्यम: हिन्दी
सदस्यता के लिए पंजीकृत उम्मीदवार - ATA
सुविख्यात अंतर्राष्ट्रीय मसीही अगुवे तथा पिछले 54 वर्षों से सेवारत वरिष्ठ पासवान
Certificate in Ministry
Diploma in Theology
योग्यता 10 वी या अधिक
जल्दी करें!
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
★ ऑनलाइन कक्षाएं उपलब्ध हैं ★

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)



ప్రార్థనా మనవులు

## మార్చి 19 2024 నుండి ఏప్రిల్ 18 2024 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✝ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

మార్చి 19 మా బైబిల్‌కోర్ మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సులను ఆశీర్వదించినందుకు.

మార్చి 20. మా నెహెమ్యా బైబిల్ కళాశాల విద్యార్థులు మరియు ప్రధాన సంఘ యౌవనస్థులకు మహాబలిపురములో 2024 జనవరి 26వ తేదిన నిర్వహించిన ఒకరోజు రిట్రీట్‌ను దేవుడు ఆశీర్వదించినందుకు.

మార్చి 21. మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అయన కుటుంబికులను సమస్త కీడులనుండి కాపాడినందుకు

మార్చి 22. 1969 నుండి మాసపత్రిక పట్ల మేము కలిగియున్న సమర్పణను ఆయన ఆశీర్వదించినందుకు.

మార్చి 23. పలురకములైన పరిచర్యలద్వార సువార్తను వ్యాపింపజేయుటలో మా సీనియర్ పాస్టర్ గారి సమర్పణనుబట్టి

మార్చి 24. మా ప్రార్థనా భాగస్వాములు, సబ్‌స్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు సువార్త భాగస్వాములు వారి కుటుంబములను ఆశీర్వదించినందుకు.

మార్చి 25. మా సంఘములోనికి నూతన విశ్వాసులను అభిషేకముతో ఆశీర్వదించినందుకు

మార్చి 26. మా నెహెమ్యా బైబిల్ కళాశాలలను ఆశీర్వదించినందుకు.

మార్చి 27. మా ఉపసంపాదకులు మరియు వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించినందుకు

మార్చి 28. యౌవనుల మరియు చిన్న పిల్లల పరిచర్య కొరకు మా గ్లోబల్ విజన్‌ను ఆశీర్వదించినందుకు

మార్చి 29. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలకు సమర్పణ కలిగిన ఉపాధ్యాయులను మరియు ప్రిన్సిపాల్‌ను అనుగ్రహించినందుకు

మార్చి 30. మిషన్ పనివారినుండి గొప్ప సమర్పణకొరకు

మార్చి 31. మా రాష్ట్ర కో- అర్డినేటర్లు మరియు వారి కుటుంబములను ఆశీర్వదించినందుకు

ఏప్రిల్ 01. గత నెలలో మా అక్కఱలను తీర్చినందుకు

ఏప్రిల్ 02. రాజకీయ మరియు మత వ్యతిరేకతల మధ్యలో మా క్రైస్తవ పరిచర్యలను అభివృద్ధిచెందునట్లు ఆశీర్వదించినందుకు.

ఏప్రిల్ 03. గందరగోళ మరియు యుద్ధ భయములో ఉన్న అన్ని దేశాలపట్ల దేవుని కాపుదల ఉన్నందుకు.

## ✝ వీటి కొరకు ప్రార్థించుము.....

ఏప్రిల్ 04. భూమిమీద ఆయన రాజ్యమును కట్టుటకు దేవుడు మాకు అనేక దర్శనములను ఇచ్చునట్లు

ఏప్రిల్ 05. వైరల్ ఫీవర్ మరియు నూతన అంటువ్యాధులనుండి కాపుదల కొరకు

ఏప్రిల్ 06. సాధ్యమైన అన్ని మార్గములు మరియు కొలతలలో మా పరిచర్యలు విస్తరించునట్లు

ఏప్రిల్ 07. అధిపతులు, ప్రధానమంత్రులు మరియు లోకములోని ప్రభుత్వ అధికారులందరికొరకు.

ఏప్రిల్ 08. ప్రార్థన మరియు ఆర్థిక సహకారము ద్వార మా పరిచర్యలను ఎత్తిపట్టుకొను మా సహకారులు, శ్రేయోభిలాషులు మరియు స్నేహితులకొరకు

ఏప్రిల్ 09. మా ఉపసంపాదకులు మరియు వారి కుటుంబములకొరకు

ఏప్రిల్ 10. లోకములోని యౌవనులు మరియు పిల్లలు యేసుక్రీస్తును వారి స్వంత రక్షకునిగా అంగీకరించుటకొరకు

ఏప్రిల్ 11. అన్ని అంశాలు మరియు ప్రణాళికలలో అన్ని దేశాలు ఐక్యత మరియు అభివృద్ధిని కలిగియుండునట్లు

ఏప్రిల్ 12. మా ప్రార్థనా భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు సువార్త భాగస్వాములు మరియు వారి కుటుంబములపట్ల దేవుని కృప విషయమై.

ఏప్రిల్ 13. నెహెమ్యా బైబిల్ కళాశాల గ్రంథాలయ పుస్తకములను కోహ సాఫ్ట్‌వేర్‌నందు అప్‌డేట్ చేయు విషయమై.

ఏప్రిల్ 14. ప్రపంచములోని ప్రజలందరి అక్కఱలకొరకు

ఏప్రిల్ 15. మా పరిచర్యలోని ఆర్థిక అక్కఱలు తీర్చబడుటకొరకు

ఏప్రిల్ 16. ప్రపంచములో నెలకొన్న ఆర్థిక మాంద్యము ముగింపునకు వచ్చునట్లు

ఏప్రిల్ 17. ప్రజలపట్ల మరొకసారి దేవుని కృప కుమ్మరించబడునట్లు

ఏప్రిల్ 18. మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అయన కుటుంబ సభ్యులను సమస్త కీడులనుండి కాపాడునట్లు.

4వ పేజి తరువాయి భాగము...

అనిశ్చిత సమయములలో, దేవుని వైపునకు ఆయన ప్రజలు తిరుగుటకు ఆయన వాగ్దానమును కలిగియున్నారు, దానిని వారు ఉపయోగించుకోవాలి మరియు దానియందు నిరీక్షణ కలిగియుండాలి. ఈ రోజు మీ నిరీక్షణ ఎక్కడ? అది మీ జీతము మీద, ఉద్యోగ భద్రతమీద ఉన్నదా? రేపు మనకు ఉద్యోగమును కోల్పోవు పరిస్థితి రావచ్చును, అప్పటికి నాకు కొదువ ఏమియు లేదు, నా దేవుడు నా అక్కఱలన్నియు తీర్చును, ఆయన మంచితనము నన్ను సంతృప్తి పరచును అని మనము చెప్పగలమా?

అనిశ్చిత సమయాలలో, నమ్మదగిన దేవుని సన్నిధిని వెదకుము మరియు ఆయనను అడుగుము, ఏలయనగా ఆయనకు మన భవిష్యత్తు, మరియు రాబోవు దినములు మరియు గడిచిన దినములు తెలుసును. ఆయనను మరియు ఆయన మాటలను పట్టుకొనుము.

నిర్గమకాండము 4 : 2లో, దేవుడు మోషేను అడుగడమును మనము చూస్తాము,.... నీ చేతిలోనిది ఏమిటి? మరియు అందుకతడు కఱ్ఱ అనెను. మోషే తన పాత కఱ్ఱను దేవుని చేతిలో ఉంచుటకు ఎన్నుకొన్నప్పుడు ఆశ్చర్యకార్యము చోటుచేసుకొన్నది. అది దేవుని కఱ్ఱగా మార్పు చెందినది. దేవుని కఱ్ఱ మార్పు చెందిన ఆ కఱ్ఱయొక్క శక్తిని గూర్చి సాక్షివై యుండుము!

నిర్గమకాండము 17:9లో,..... మోషే యెహోషువతో మన కొరకు మనష్యులను ఏర్పరచి వారిని తీసికొని బయలువెళ్లి అమాలేకీయులలో యుద్ధముచేయుము, రేపు నేను దేవుని కఱ్ఱను చేతపట్టుకొని ఆ కొండ శిఖరముమీద నిలిచెదననెను. దేవుని కఱ్ఱతో, వారు యుద్ధములో పాలుపంపులు పొందగలిగారు.

మోషే జీవితమును చూస్తున్నప్పుడు, ఐగుప్తుదేశమునకు తిరిగి వెళ్లుటకు ఇష్టములేని మరియు సాకులు చెప్పి ఆ విషయములో పాలుపంపులు పొందుటకు ఇష్టములేని వ్యక్తిగా మనము చూస్తాము. అనిశ్చిత సమయాలు అతని కుటుంబము యొక్క క్షేమము, అధికారము విషయమై సంబంధమును కోల్పోవడము, యువరాజుగా అతడు సంపాదించిన నైపుణ్యములు, ఫరోగారితో మాట్లాడుటకు మాట నేర్పరి కాకపోవడము, ఎక్కడైతే తన ప్రజలనుండి విలువలేదో అదే స్థలమునకు తిరిగి వెళ్ళుటకు భయపడటమును గురించిన ప్రశ్నలను లేవనెత్తాయి.

అతని సందేహాలు మరియు భయాల మధ్య, తన మనస్సులో ఉన్నదానిని మోషే దేవునికి సమర్పించినప్పుడు, అది అసాధారణమైనది దాని ద్వారానే దేవుడు ఆశ్చర్యకార్యములు చేసి తన బలమును ప్రదర్శించగలిగాడు.

మీ చేతిలో ఉన్నదానిని దేవునికి ఈ రోజు సమర్పించడానికి మీరు ఇష్టపడుచున్నారా? అట్లయితే ఆయన ఆశ్చర్యకార్యములు చేయుటకు దానిని ఉపయోగించుకొనగలడు. మీ భయములు, చింతలు, ప్రశ్నలు, గందరగోళము, సందేహము, చింత, ప్రస్తుత పరిస్థితికి ఇతరులను నిందించటము, కోపము, కలత మరియు ఇటువంటి ఇతర వ్యతిరేక భావములను ఆయనకు సమర్పించుము.

అది దేవుని కఱ్ఱగా మార్పు చెందనిమ్ము!

**2. దేవునిపట్ల భయభక్తులు గలవారి చుట్టు ఉండుము అందువలన వారు నీతో నడువగలరు!**

మనము ఎందుకు సంఘమును మరియు సంఘకుటుంబమును కలిగియున్నాము అను ప్రశ్నకు అనేక జవాబులలో ఇది ఒకటి. మీ జీవితములో అనిశ్చిత సమయము ద్వార మీరు వెళుచున్నట్లయితే, మీతో పాటు నడుచుటకు, మిమ్ములను బలపరచుటకు, మీతో కలసి ప్రార్థించుటకు మరియు మీ ఒంటరి నడకలో మిమ్ములను ఎత్తిపట్టుకొనుటకు దైవభక్తి కలిగినవారిని కలిగియుండుము. మనతో నడచి, ప్రార్థించి మరియు ఆత్మసంబంధమైన ఆలోచనను ఇచ్చు వారితో మనము మన సంబంధమును అభివృద్ధి చేసుకోవాలి.

ఈ రోజు, నిరంతరము మీరు ఎవరితో ఏకీభవించి ప్రార్థన చేయగలరో అటువంటివ్యక్తిని ఎన్నుకొనుము! ఆత్మసంబంధమైన నైపుణ్యముతో మిమ్ములను ఎవరు ఆశీర్వదించగలరో అటువంటి వ్యక్తిని ఎన్నుకొనుము లేక మీరు మీ అనుభవము మరియు నైపుణ్యముతో ఎవరికి ఆశీర్వాదకరముగా ఉండగలరో అటువంటి వ్యక్తిని ఎన్నుకొనుము. మీరు ఈ రెండింటిని చేయగలిగినట్లయితే, అది ఇంకా ఎంతో మంచిది.

దానియేలు జీవితములో ఒక కాలము ఉండెను- యౌవనస్థుడిగా, తన కుటుంబమును, స్నేహితులను, జన్మస్థలమును, బంధువులను మరియు స్వేచ్ఛ అను మొదలగువాటిని విడిచిపెట్టి, తెలియని ప్రదేశమునకు (అయిష్టముగా పాలుపంపులు పొందువారు) ఒక దాసునిగా వెళ్లుట అనేది అనిశ్చిత సమయము.

అతడు దేవుని కృపను పొందుకోవడమును మనము మొదటి అధ్యాయములో చూస్తాము- అన్నియు చక్కగా జరుగుచున్నట్లు కనిపిస్తాయి మరియు అకస్మాత్తుగా రెండవ అధ్యాయములో, దానియేలు తీవ్రముగా దిక్కుతోచని స్థితిలో ఉన్నట్లుగా మనము చూడగలము.

రాజు కలను చూశాడు అందువలన ఆయన మనస్సు కలతపడగా ఆయనకు నిద్రపట్టకుండెను (దానియేలు 2.1)

12వ వచనము. అందుకు రాజు కోపము తెచ్చుకొని అత్యాగ్రహముగలవాడై బబులోనులోని జ్ఞానులందరిని సంహరింపవలెనని యాజ్ఞ ఇచ్చెను, అప్పుడు దానియేలును మరియు అతని స్నేహితులను కూడ చంపుటకు వెదకుచుండిరి. ప్రతిది చక్కగా జరుగుచుండెను, అకస్మాత్తుగా అతడు అతని ఉద్యోగమును, కీర్తిని, బాధ్యతను మరియు ప్రతి విషయములో గుర్తింపును పోగొట్టుకొనబోవుచున్నాడు. ఇంతవరకు అతడు వేటికోసమైతే కష్టపడ్డాడో అదంతయు వ్యర్థమగు పరిస్థితి.

తరువాయి భాగము 9వ పేజిలో

# NEHEMIAH BIBLE COLLEGE

## Graduation Service, 2023-2024



Venue : BKN Hall, Vepery, Chennai – 07.
Date : 1st June, 2024 (Saturday)
Time : 5.00 P.M.



About 50 students will complete their studies and will be sent to the mission field.

We need 75 students for the Tamil and Hindi courses for the academic year 2024-2025. Please pray for this request.

## ప్రధాన కార్యాలయములోని మా పరిచర్యల కొరకు దయచేసి ప్రార్థించుము

1. ప్రార్థన కార్యక్రమము - 24 గంటలు
2. బైబిల్ కోర్- బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు - ఇంగ్లీషు, తమిళ్ మరియు హింది
3. ప్రతిధ్వనించు పిలుపు - మాస పత్రికలు
   ఇంగ్లీషు, తమిళ్, మళయాళమ్, తెలుగు, హింది, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, ఒడియా, నేపాలి, అస్సామెసె, పంజాబి, ఉర్దు, సిన్హల మరియు ఆఫ్రికన్
4. నెహెమ్యా బైబిల్ కళాశాలలు ( మూడు కేంద్రాలు) ( సాయంకాల మరియు రెసిడెన్షియల్)
5. వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు - ఇంగ్లీషు మరియు తమిళము
6. సువార్త భాగస్వాములు (పాస్టర్ల నెట్వర్క్)
7. శిక్షణ కార్యక్రమములు
8. క్రూసేడులు
9. సాహిత్యమును పంచుట మరియు దానిని కొనసాగించుట
10. సువార్త ముద్రణా యంత్రము - ప్రచురణలు
11. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల - గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల
12. సండేస్కూల్స్ : ఆదివారము ఉదయము 8:30 మరియు సాయంకాలము 4 గంటలకు
13. తమిళ కార్యక్రమములు : ఆదివారము ఉదయము 8 మరియు 10 గంటలకు
14. హిందీ కార్యక్రమములు : ఆదివారము సాయంకాలము 4 గంటలకు
15. తెలుగు కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 5 గంటలకు
16. ఇంగ్లీషు మరియు తమిళ కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 6 గంటలకు
17. స్త్రీల ప్రార్థన : బుధవారము సాయంకాలము 5:30 గంటలకు
18. పురుషుల ప్రార్థన : శుక్రవారము సాయంకాలము 7 గంటలకు
19. శిష్యత్వపు సమావేశము : శనివారము సాయంకాలము 6 గంటలకు
20. గృహ కూడికలు : మంగళ మరియు గురువారము సాయంకాలము 6:30 గం.
21. ప్రత్యేక ప్రభువు బల్ల : ప్రతి నెలలో మొదటి ఆదివారము ఉదయము 6 గం.
22. పరిచారకుల పున:సమీక్ష సమావేశము : మొదటి శనివారము సాయంకాలము 5:30 గంటలకు
23. తలిదండ్రుల ప్రార్థన : మొదటి ఆదివారము సాయంకాలము 4 గంటలకు
24. రాత్రి పార్థన : రెండవ శుక్రవారము రాత్రి 9:30 గంటలకు
25. ఉపవాస ప్రార్థన : మూడవ శనివారము ఉదయము 9:30 గంటలకు
26. ప్రభువు బల్ల : రెండవ ఆదివారపు కార్యక్రమములు
27. యౌవనుల మరియు పిల్లల ప్రార్థన : ప్రతిరోజు రాత్రి 10 గంటలకు
28. ఉద్యోగస్థుల ధ్యానము : ప్రతిరోజు ఉదయము 9 గంటలకు
29. కార్యాలయము : ఉదయము 9 నుండి రాత్రి 9 వరకు (ఆదివారములు తప్ప)

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్ కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద మేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. **"ECHO OF HIS CALL EDUCATIONAL TRUST"** అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి

# PIT TO PALACE

**(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)**

**చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)**

## మీరు అడుగుపెట్టు ప్రతి స్థలమును మీకిచ్చుచున్నాను!

**నేను మోషేతో చెప్పినట్లు మీరు అడుగుపెట్టు ప్రతి స్థలమును మీకిచ్చుచున్నాను... (యెహోషువా 1:3).**

అది 1973వ సంవత్సరము! అది వేసవికాలము, ఎండకాలము- ఏప్రిల్ లేక మే! చెన్నైలోని తాంబరమ్‌నందు ఉన్న కోర్లి ఉన్నత పాఠశాలవద్ద యౌవనస్థులు మరియు యౌవనస్థురాండ్రకు మూడు రోజుల రిట్రీట్‌ను ఏర్పాటుచేశాము. సహోదరుడు. ఆర్. స్టాన్లీ, (ఫౌండర్ ఆఫ్ బ్లెస్సింగ్ యూత్ మిషన్, యౌవనస్థుల కొరకు ఉజ్జీవ సహవాసము) శక్తివంతమైన మరియు సవాలుతో కూడిన వర్తమానములను ప్రకటించుచుండెను. అతడు క్రైస్తవ పరిచర్యలో గొప్ప నాయకుడుగా ఈ రోజువరకు ఉన్నాడు.

ఆ సభలలో నేను కూడ పాలుపంపులు పొందాను. నేను అప్పుడు 23 సంవత్సరముల వయస్సులో ఉన్నాను మరియు నా ప్రభుత్వ ఉద్యోగముతో పాటు అప్పటికే దేవుని పనిని చేయుచు ఉంటిని. నేను నా జీవితములో సవాలుతో కూడిన అనుభవమును పొందుకున్నాను.

మూడవదినమున మధ్యాహ్న భోజనము తరువాత మూడు రోజుల రిట్రీట్ ముగించబడినది. బస్సు మరియు రైలులలో ప్రతి ఒక్కరు తిరిగి వెళ్లుటకు త్వరపడు- చుండిరి.

అయితే నేను పరిశుద్ధాత్మని నడిపింపునుబట్టి నేను ఆ ప్రదేశమును విడిచిపెట్టలేకపోయాను, దాదాపు గంటసేపు నేను కోర్లి ఉన్నత పాఠశాల తలుపు వద్ద నిలువబడియుంటిని. సహోదరుడు. ఆర్. స్టాన్లీ ( దేవుని సేవకుడు) ద్వార పలుకబడిన ప్రతి మాట నా ఆత్మీయకన్నులముందుకు వచ్చుచుండెను.

పరిశుద్ధాత్ముడు నెమ్మది మరియు మృధు స్వభావముతో నాతో మాట్లాడాడు. దీనికారణముచేతనే నేను నివసించుచున్న ప్రదేశమునకు నేను వెళ్లలేకపోయాను. అయితే, వ్యతిరేకముగా, చెన్నైలోని వేలచేరి ముఖ్యరస్తనందు ఉన్న తంబారమునకు నడుచుకుంటు వెళ్లుటకు నేను నడిపించబడ్డాను, అది ఎండ కలిగిన సమయము. యౌవన పురుషులు మరియు స్త్రీలు అనగా సభలో నాతో ఉన్నవారు నేను నడుచుకుంటు వెళ్లుట చూచి బస్సు లేక రైలు టికెట్ కొనుక్కొనుటకు నా దగ్గర డబ్బులు లేవేమో అని అనుకొన్నారు. వారు వారి వాహనములయొక్క కిటికీలలో నుండి నా వైపు బాధతో చూశారు.

అయితే నేను దేనిని గురించియు చింతించలేదు. నేను నా మార్గములో చూస్తున్న ప్రజలకు నడుచుకుంటు వెళ్లుచు సువార్త కరపత్రికలను పంచుచు ఉంటిని మరియు మార్గమునకు ఇరు వైపుల ఉన్న ఇళ్లలోని ప్రజలకు సువార్త కరపత్రికలను ఇచ్చుచుంటిని. నేను ఆ రోజు 12 కిలోమీటర్ల కన్న ఎక్కువగా నడిచాను. నేను ఆకలిగొంటిని, దప్పిగొంటిని, నా చెప్పులకున్న పట్టీ తెగిపోయినది. ఎండ సమయాన కొన్ని పుస్తకములు మోస్తు మరియు చేతిలో తెగిపోయిన చెప్పులను పట్టుకొని యౌవనుడనుగా నేను నడుచుచుండము చూసిన బాటసార్లు నా పట్ల గొప్ప కనికరమును మరియు సానుభూతిని కనబరచారు. వేలచెర్రి అని పిలుపబడిన స్థలమునకు నేను చేరుకున్నప్పుడు, నేను కలిగియున్న సువార్త కరపత్రికలు అయిపోయాయి. అంతే- కాకుండ, ఆ సమయములో ప్రజల సంఖ్య కూడ తగ్గిపోయినది.

పరలోకము తెరువబడి పరలోకము నుండి రెండు కన్నులతో అనేకులైన ఇతర కన్నులతో కలిసి నన్ను చూస్తు మరియు నా కష్ట పరిస్థితిని చూస్తున్నట్లుగా నేను భావించాను. నేను శారీరకముగా అలసిపోయాను అయితే ఆత్మయందు బలపడ్డాను. నేను చెన్నైలోని చేపక్ వద్ద నా స్థలమునకు చేరుకున్నాను.

దినములు గడిచాయి. సంవత్సరములు కూడ గడిచాయి. నేను ఆ దినము నడిచిన ఆ స్థలములనుండి అనేకులైన ఆత్మసంబంధమైన ప్రజలను ప్రభువు నాకు ఇచ్చాడు. ఆయన సహోదరుడు దురై మరియు అతని భార్య సహోదరి ఫెన్నెలా మరియు ఆ మార్గములో ఉన్న అడ్వెంట్ మిషన్ సంఘ కాపరులందరితో లోతైన బంధమును ఇచ్చాడు. 1997వ సంవత్సరములో, ప్రభువు నన్ను సంతోషపురమునందు అనగా నేను ఎక్కడైతే నడిచానో అదే స్థలములో సంఘముతో మరియు ఇంగ్లీషు మీడియమ్ ఉన్నత పాఠశాల (సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల)తో ఆశీర్వదించాడు. వేలచేరినందు, ఆ రోజు నడుచుకొనుచు వెళ్లుచు ఎక్కడైతే ఆగానో అదే స్థలములో సంఘము కూడుకోవడానికి కావలసిన గదిని మరియు మా పూర్తికాల రెసిడెన్షియల్ హిందీ నెహెమ్యా బైబిల్ కళాశాలను నడిపించుటకు ప్రభువు మమ్ములను బలపరచాడు. ప్రభువు తన ఆస్థిని ఆయన పరిచర్యకు ఇవ్వడానికి దైవజనుడైన సహోదరుడు ఎడ్విన్ గారితో మాట్లాడాడు, అందువలన నేను దానిని సంఘముగా కూడుకోవడానికి మరియు బైబిల్ కళాశాల కొరకు ఉపయోగించుకొనగలుగుచున్నాను.

ఈ రెండు పరిచర్యలు మా ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యల రెండు కళ్లుగా పనిచేస్తున్నాయి.

ప్రభువు పరిశుద్ధాత్మయొక్క నడిపింపునకు లోబడుటకు నన్ను నడిపించాడు మరియు ఆ కష్ట అనుభవముల ద్వార వెళ్లుటకు నాకు సహాయము చేశాడు. మార్గము చాలా కష్టముగా ఉండెను అయితే ముగింపు గొప్ప విజయమును చేకూర్చినది.

ప్రియమైన సహోదరీ మరియు సహోదరీమణులారా, ప్రభువు ఈ విధముగా మాట్లాడుట ఎప్పుడైనా విన్నారా? మీరు ఎప్పుడైనా వెంటనే విధేయత చూపారా? దేవుని నడిపింపు ప్రకారముగా మీరు ఎప్పుడైనా నడుచుకున్నారా? లేక దేవుడు మీకు ఇచ్చిన పరిచర్యకు బదులుగా, యోనావలె, మీకు సంతోషమును, తృప్తిని మరియు కాపుదలను ఇచ్చు ఏదైనా ఇతర పరిచర్యను చేయుచున్నావా?

అనేకమంది ప్రజలు పరిచర్యను వారికి అనుకూలముగా చేయుచు అది దేవుని చిత్తము అని తలంచుచున్నారో వారిలో మీరు ఒకరా?

మీరు అడుగుపెట్టు ప్రతి స్థలమును నేను మీకు అనుగ్రహిస్తానని దేవుడు యెహోషువాతో వాగ్దానము చేసిన ప్రకారముగా ఆయన తన వాగ్దానమును నెరవేర్చాడు (యెహోషువ 14 : 9). ఆయన మీకు కూడ అదేవిధముగా చేయును. మిమ్ములను పిలిచినవాడు నమ్మదగినవాడు! ఆయనకు లోబడుము మరియు ఆయన చిత్తమును చేయుము. ఈ జీవముగల దేవుని లోకమునకు తీసుకొని వెళ్లుటకు ముందుకు రమ్ము. నిశ్చయముగా విజయము ముందున్నది.

*******

6వ పేజి తరువాయి భాగము...

అతడు ఏమి చేశాడు? దానియేలు అనిశ్చితమైన చాలా భయముతో కూడిన సమయములో ఉన్నాడు. అతడు ఏమి చేశాడు? 17 మరియు 18 వచనములలో అతడు తన స్నేహితులతో దానిని పంచుకున్నాడు మరియు వారు ప్రార్థించారు. వెంటనే, అతడు తనవంటి విశ్వాసము కలిగి తనతో ఎవరైతే నడువగలరో మరియు అతడు వెళ్లుచున్న మార్గమును గ్రహించగలరో వారి దగ్గరకు వెళ్లాడు. వారు ప్రార్థించారు, మరియు ఏమి జరిగినదో మనము ఎరుగుదుము. దేవుడు వారికి తన భవిష్యత్తు ప్రణాళికలను బయలుపరచాడు.

మన దేవుడు గొప్పవాడు. కాబట్టి మీరు కూడ దైవభక్తి కలిగిన వారితో సహవాసము కలిగియుండుము.

## 3. ఊరకుండుడి నేనే దేవుడనని తెలిసికొనుడి!

కీర్తన 46 : 10

అనిశ్చిత భావన మీ మెదడులోని ముందటి భాగమును పనిచేయకుండ మూసివేయునట్లుగా నడిపిస్తుంది అనగా సమస్యలను పరిష్కరించుటకు, శ్రద్ధ వహించుటకు మరియు అనువైన స్థితిలో ఉండుటకు మీ సామర్థ్యములను బలహీనపరుస్తుంది. ఇది కోపము పుట్టించు ప్రవర్తన కలిగియుండుట మరియు చింత, నిరాశ మరియు ఒత్తిడికి లోనగునట్లు మిమ్ములను నడిపిస్తుంది.

అందుకే దేవుని సత్యాలమీద మీ హృదయమును మీరు కేంద్రీకరింపజేయుటము చాలా ప్రాముఖ్యము. అప్పుడు మీ మెదడు చక్కగా పనిచేస్తుంది.

నిశ్చలత అనేది క్రమశిక్షణ అనగా నిరంతర మరియు మనస్సాక్షితో కూడిన అలవాటు.

నిశ్చలత యొక్క కార్యము మన ఇంద్రియములను పదునుచేస్తుంది మరియు మన ప్రస్తుత పరిస్థితులయందు (తెలియని) దేవుని సన్నిధిని గురించిన అవగాహనను మనకు అనుగ్రహిస్తుంది.

మనము గందరగోళములో ఉన్నప్పుడు, మనకు సహాయము వచ్చు కొండలతట్టు మనము చూడవలసియున్నది, భూమ్యాకాశములను చేసిన దేవుని వైపునకు మనము చూడవలసినవారము. ఆయనే భూమిని కంపింపజేసిన సముద్రమును వణుకునట్లు చేయును. ఆయన ద్వారము తెరచువాడు మరియు మూసివేయువాడు.

దేవుని సన్నిధిలో నిశ్చలముగా ఉండుము, అనగా వెళ్లి ఆయన సన్నిధిలో కూర్చొని మాట్లాడకుండ ఉండటము. ఆయనకు ఏమియు చెప్పవద్దు, విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడైన దేవుని నుండి మీరు వినువరకు వేచియుండుము. దేవుని యుద్ధమును మీ యుద్ధముగా తీసుకొనుటకు ప్రయత్నించవద్దు.

మీరు దేవుని సన్నిదికి వెళ్లినప్పుడు

1. మీ పరిమితులను గుర్తించుము-- మీ భావనను నామకరణము చేయుము.
2. మీరు కలిగియున్నదానిని దేవునికి ఇమ్ము-కళ్లి, మరియు అది దేవుని కళ్లిగా అవ్వనిమ్ము దానితో వ్యవహరించుట దేవుని సమస్య.
3. దేవుని వాగ్దానములను ఒప్పుకోవడము ప్రారంభము చేయుము-మీరు ఒప్పుకోవాలంటే మీరు కంఠస్థము చేయాలి!
4. యెహోవా మీ పక్షమున యుద్ధము చేయును, మీరు ఊరకయే యుండుడి నిర్గమకాండము 14:14

ప్రియమైన స్నేహితులారా,

మీ ప్రక్కన నడుచుటకు నమ్మదగిన ప్రజలను దేవుడు మీకు చూపించునట్లుగా దేవున్ని అడుగుము. ఆయన సన్నిధిలో నిశ్చలముగా ఉండునట్లు నేర్పుటకు ఆయనను అడుగుము మరియు నెమ్మదియందు ఆయన నుండి నేర్చుకొనునట్లు ఆయనను అడుగుము. యెషయా 30 : 15వ వచన ప్రకారముగా, ....మీరు ఊరకుండి నమ్ముకొనుటవలన మీకు బలము కలుగును. ఏమి సంభవిస్తుంది అనే చింత అవసరము లేదు మరియు మీ పరిస్థితి ఎంత దారుణముగా కనిపించిన సరే సర్వశక్తునియందు విశ్వాసముంచుటకు జ్ఞాపకము ఉంచుకొనుము. ఆయన వంకర మార్గములన్నిటిని సరాళము చేయును ఏలయనగా ఆయన ఆశ్చర్యకార్యములు చేయు దేవుడు-(కీర్తన 77:14).

*******


# URGENT

We require approximately 1000 Hindi Christian books for **our Nehemiah Bible Colleges**. Kindly inform us about the possibility of obtaining theological Hindi books.

**Please stop sending books in English and Tamil languages.** Thank you.

- Pr. S. Sam Selva Raj, Editor
+91-98412 71858

# URGENT NEED

VICE PRINCIPAL & TEACHERS for

**ST. PAUL'S MATRICULATION SCHOOL,**

**An *Echo of His Call* Institution**

**Vijayanagaram, Medavakkam, Chennai - 100.**

We need well qualified, experienced, dedicated, hard working and mission oriented Christians.

Apply with Bio-data to
E.mail: sam@echoofhiscall.org
WhatsApp: (+91) 98412 71858

# WANTED for

NEHEMIAH BIBLE COLLEGE
of ECHO OF HIS CALL, Chennai
(ATA - Registered Candidate for Membership)

**DEAN (Residential):**

Hindi Theologian with M.Div. / M.Th. Degree & experience. Boarding, Lodging and Salary will be paid.

Eligible candidates may send bio--data to:
E.mail: sam@echoofhiscall.org
WhatsApp: (+91) 98412 71858

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

\- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

**1. Bank : State Bank of India**

Branch : Triplicane, Chennai-5
Name : S. Sam Selva Raj
A/C No. : 1023 2934 679
IFSC : SBIN 00 00 249
SWIFT CODE : SBI NIN BB 455

**2. Bank : ICICI Bank**

Branch : Anna Salai, Chennai-6
Name : Echo of His Call
A/C No. : 6038 0502 2319
IFSC : ICIC 000 6038

**3. Bank : State Bank of India**

(This Account is for Tax Exemption for Indians only )

Branch : Triplicane, Chennai-5
Name : Echo of His Call Educational Trust
A/C No. : 1023 2923 805
IFSC : SBIN 00 00 249

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ

*****

E.mail : sam@echoofhiscall.org

## ప్రతిధ్వనించు పిలుపు

16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-     జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95561 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/24-26
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 6th MARCH, 2024
If un-delivered please return to:
ECHO OF HIS CALL (TELUGU)
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

## *JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**